# 'తానా' ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా ఎన్నికైన ప్రసాద్ తోటకూర



షికాగో, ఏప్రిల్ 22 : తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఇటీవల నిర్వహించిన సంస్థాగత ఎని్నకలలో ప్రసాద్ తోటకూర ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా ఎన్నికయ్యారు. ప్రసాద్ తోటకూర తన సమీప అభ్యర్థి తిరుమల రావు తిపిర్నేనిపై 1,043 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీనితో ప్రసాద్ తోటకూర 2011, జులై 4 నుంచి 2013 జులై వరకూ 'తానా' అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. విజయవాడలోని గన్నవరంలో జన్మించిన ప్రసాద్ తోటకూర 1986లో అమెరికా వలసవెళ్ళారు. అక్కడ పదిహేను సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 'తానా' కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సంఘ సేవకునిగా మంచి పేరున్న ప్రసాద్ తోటకూర సాహిత్య, కళా రంగాల్లో కూడా ప్రత్యేకమైన అభిరుచి ఉన్నవారు. అనేక అవార్డులు పొందిన ప్రసాద్ తోటకూర భిన్న రంగాల్లో కృషి చేసినప్పటికీ, సంఘ సేవకునిగానే ఎక్కువ పేరు తెచ్చుకున్నారు.



అదేవిధంగా మధుసూదన్ చిగురుపాటి కెనడా రీజియన్ వైస్ ప్రెసిడెంట్–ఎలెక్ట్‌గా ఎన్నికయ్యారు. మధుసూదన్ చిగురు పాటి 384 ఓట్లు సాధించగా, సమీప అభ్యర్థి జ్యోత్స్న 42 ఓట్లు సాధిం చినట్లు 'తానా' ఎన్నికల కమిటి ఒక ప్రకటనలో తెలియజేసింది. పలు సంఘ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే మధుసూదన్ చిగురుపాటి అమెరికా–కెనడా రీజియన్‌లో ప్రవాసాంధ్రులకు సుపరిచితులు. మధుసూదన్ చిగురుపాటి టొరంటో గ్లోబల్ తెలుగు లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా, ఇండో కెనడియన్ డయాబెటిక్ అసోసియేషన్ సభ్యునిగా, టొరంటో తెలుగు అసోసియేషన్ జీవిత కాలపు సభ్యునిగా పలు బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు. హురన్ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్, టెక్నాలజీ అండ్ హెల్త్‌కేర్, డైరెక్టర్ ఆఫ్ సాఫ్టెక్ కెనడా, దోసె దర్బార్ (రెస్టారెంట్) వంటి సంస్థల నిర్మాణంలో మధుసూదన్ చిగురుపాటి వ్యవస్థాపక డైరెక్టర్ కావడం విశేషం. 2011–13 సంవత్సర మధ్య కాలానికి నిర్వహించిన ఈ కార్యవర్గ ఎన్నికల్లో అన్ని పదవులకూ అభ్య ర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పోటీ ఉండడంతో ఆయా పదవులకు మాత్రమే ఎన్నికలు జరిగాయి.